### ఇప్పటివరకు 10 హెచ్‌పీ మోటర్లు వాడలేదు



వేలేరు: వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే రైతులకు రూ.లక్షల్లో ఖరీదు ఉండే 10హెచ్‌పీ మోటర్లు ఏట్లా ఉంటాయో కూడా తెల్వదు. రైతులు ఎవ్వరూ కూడా ఇప్పటివరకు 10హెచ్‌పీ మోటరు వాడలేదు. రైతులందరూ ఎక్కువగా 3హెచ్‌పీ, 5హెపీ మోటర్లు మాత్రమే వాడుతరు. 10హెచ్‌పీ మోటర్‌కు సూమారు లక్ష రూపాయల వరకు ఉంటుందట, కాయకష్టం చేసి వ్యవసాయం చేస్తే పసలుకు ఖర్చులు పోను రైతులకు మిగిలేది సూమారు రూ.10 వేలు, 20 వేలు. అట్లా ఎన్ని పంటలు పండిస్తే 10 హెచ్‌పీ మోటరు వస్తుంది. రేవంత్‌రెడ్డి లాంటి భూస్వాములు, పెత్తందారులు అయితే 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటరు. పేద రైతులు ఖరీదైన 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటే కష్టమే..

**-మోతె రాజమౌళి, రైతు వేలేరు**

### కాంగ్రెస్ కంటే కేసీఆర్ వంద పాళ్లు నయం..



స్టేషన్ ఘన్‌పూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు పనిచేసింది. రైతులకు ఏంచేసింది. కరెంట్ సక్కగా ఇచ్చిందా.. ఎవుసానికి నీళ్లు ఇచ్చిందా.. రాత్రి పూట కరెంట్ ఇచ్చి ఇంక్కా మా రైతులను పొట్టన పెట్టుకుంది. కాంగ్రెసోళ్లకు ఎవుసం గురించి ఏమన్న తెలుసా.. తెలిసినోళ్లు ఐతే ఇలా మాట్లాడరు.. ఒకడు ఐదు గంటల కరెంట్ అంటడు. ఇంకొకడు మూడు గంటల కరెంట్ అంటడు. లేకుంటే రైతుకు, కౌలు రైతుకు ఇద్దరికి రైతుబంధు ఇస్తామని చెప్పినోళ్లు ఇప్పుడు ఎవ్వలకన్నా ఒక్కరికే ఇస్తామంటాండ్రు. గిన్ని తీర్ల మాట్లాడే కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరు. కరెంట్, నీళ్ల సమస్య చూసిన కేసీఆర్ ఆ సమస్యను తీర్చిండు, మేం అడగక ముందే రైతుబంధు, రైతుబీమా ఇస్తుండ్రు. గివన్నీ చేసిన కేసీఆర్ సారు కాంగ్రెస్ కంటే వంద పాళ్లు నయం.

**-సింగపురం, బుచ్చయ్య, రైతు, స్టేషన్ ఘన్‌పూర్**





మైక్రో అబ్జర్వర్లకు సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవిశ్ గుప్తా

### ఎన్నికల ఏర్పాట్లు, ఈవీఎంల పంపిణీని పరిశీలన..

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల అధికారులకు ఈవీఎంలతో పాటు, ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవిశ్ గుప్తా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య పరిశీలించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు, పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను సురక్షితంగా తరలించి, ఎన్నికల ముగిసిన అనంతరం ఈవీఎంలను సురక్షితంగా ఈవీఎంల పంపిణీ కేంద్రానికి తరలించడంలో పోలింగ్ అధికారులకు, నియోజకవర్గ సెక్టోరియల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పరిశీలించాలని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవిశ్ గుప్తా మైక్రో అబ్జర్వర్లను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా సాగేలా, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు కాకుండా చూడాలంటూ వారికి సూచించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రామ్మూర్తి, డీసీపీ సితారాం, డీటీ హరిప్రసాద్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

### పోలింగ్ బూత్‌లకు చెరుకున్న ఈవీఎంలు

ధర్మసాగర్, నవంబర్ 29 : ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బుధవారం సాయంత్రం మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ఈవీఎంలతో ఎన్నికల సిబ్బంది, అధికారులు చేరుకున్నారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు పోలింగ్ జరగనుందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి అధికారులు, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా విద్యుత్ శాఖ అధికారులు హనుమకొండ రూరల్ ఏడీ దానయ్య, స్థానిక ఏఈ బస్కే సుధాకర్ అన్ని పాఠశాలలో కరెంట్ సౌకర్యంను ఏర్పాటు చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని సూచించారు.

### గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు



నిందితులను అరెస్ట్ చూపుతున్న అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 29 : మండల కేంద్రంలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు గురువారం తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి డా. కృష్ణప్రియ ఆదేశాల మేరకు.. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్టేషన్‌ఘన్‌పూర్ ఎక్సైజ్ సిబ్బంది, జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది జనగామ సంయుక్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు.. స్థానిక రైల్వేస్టేషన్ పరిధిలో అండర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు నిర్వహించారు. ముంబాయికి చెందిన మహారాష్ట్రలోని థానేకు చెందిన అబ్దుల్ షేక్, మహారాష్ట్రలోని భీవండికి చెందిన మోహాపుజ్ సుమారు రెండు లక్షల విలువైన 8 కిలోల ఎండు గంజాయిని వైజాగ్ నుంచి ముంబైకి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 4 వేల నగదు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వారిని మంగళవారం కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న వారిలో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై మధు, ఎస్సై నరేశ్, పోలీస్ సిబ్బంది ఉడుతుల శ్రీనివాస్, ఎండీ దస్తగిరి, రవీందర్ పాల్గొన్నారు.

# శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రామ్మూర్తి
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు



ఎన్నికల సామాగ్రిని సరి చూసుకుంటున్న అధికారులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 29 : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు సర్వం సిద్ధమయ్యాయి. ఈ మేరకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. బుధవారం నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తయిన ట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వాసం రామ్మూర్తి తెలిపారు. నియోజకవర్గంలో 290 పోలీస్ బూత్‌లు ఉన్నాయని, ఈ నియోజకవర్గం నుంచి 19 మంది అభ్యర్థులు బరిలో ఉండడంతో రెండు బ్యాలెట్లు ఏర్పాటు చేసినట్లు, అదనంగా 63 ఈవీఎంలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని బాలికల హైస్కూల్‌లో ఈవీఎం పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి ఎన్నికల సిబ్బంది, ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలను, పోలింగ్ సామగ్రిని అందించామన్నారు. పోలింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన విధులను, మౌలిక సదుపాయాలపై అధికారులకు వివరించినట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు భద్రత మధ్య వెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 290 పోలింగ్ బూత్‌లు, పోలింగ్ టీంలు 290, పీవోలు 349, ఏపీవోలు 349, ఓపీవోలు 698, రూట్ సెక్టార్ అధికారులు 35 (రిజర్వ్), ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీల భవిష్యత్‌ను నిర్ణయించే సామాన్యుడు తన ఓటును వినియోగించుకునే పోలింగ్ బూత్‌ను అందంగా ముస్తాబు చేసినట్లు తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు రామ్మూర్తి తెలిపారు.




పోలింగ్ బూత్‌లకు తరలి వెళ్తున్న పోలింగ్ సిబ్బంది



ధర్మసాగర్ మండలం సాయిపేటలో..

#### చిల్పూర్‌లో..

చిల్పూరు : మండలంలోని గ్రామాల్లో గురువారం నిర్వహించనున్న ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 35,884, అందులో పురుషులు 17897, మహిళలు 17987 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

### ఎన్నికలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టాం..

#### ఏసీపీ శ్రీనివాస్ రావు



ఎన్నికలు సజావుగా సాగేందుకు, అవాంఛనీయ సంఘటనలు కాకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఏసీపీ శ్రీనివాస్ రావు తెలిపారు. మండలంలో స్టేషన్ ఘన్‌పూర్, చాగల్లు, ఇప్పూడం, తాటికొండ, శివునిపల్లి గ్రామాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఏసీపీలు 2, సీఐ 4, ఎస్సైలు 25, ఏఎస్సైలు 24, హెడ్ కానిస్టేబుల్స్ 39, ఒరిస్సా నుంచి హోం గార్డులు 185, వరంగల్ నుంచి 63, బీఎస్ఎఫ్ 150, ఏపీఎస్ కర్నూల్ నుంచి 28, పోలీస్ కానిస్టేబుల్ 240 సిబ్బంది ఎన్నికలు సజావుగా సాగేందుకు విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు. ఓటర్లు తమ ఓటును నిర్భయంగా నచ్చిన అభ్యర్థికి వేసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

- విపక్షాల కుయుక్తులను అడ్డుకోవాలి
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

లింగాలఘనపురం, నవంబర్ 28 : బీఆర్ఎస్ కార్యకర్తలంతా విపక్షాల డబ్బుల పంపిణీని అడ్డుకోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశించారు. హనుమకొండలోని కడియం నివాసానికి గుమ్మడవెల్లికి చెందిన వడ్డెర సంఘం నాయకులు బుధవారం వెళ్లి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ, స్టేషన్‌ఘన్‌పూర్‌లో నెగ్గలేమని తేల్చుకున్న కాంగ్రెస్ కుట్రలు పన్నేందుకు సిద్ధమైందన్నారు. ఎలాగైనా గెలవాలనే కుత్సిత మనసుతో ఎంతకైనా తెగిడిస్తుందన్నారు. కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఆ కుట్రలను అడ్డుకోవాలన్నారు. ఈ ఒక్కరాత్రే కీలకమైందన్నారు. కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పంపిణీ చేయనున్న డబ్బులను అడ్డుకొని పోలీసులకు పట్టివ్వాలన్నారు. కాంగ్రెస్ ఓడిపోతున్నామనే భావనతో కవ్వింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సంయమనం పాటించి ఓపికతో మన పని మనం చేసుకుంటూ పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోసంగి కిష్టయ్య బీఆర్ఎస్ నాయకుడు మల్లయ్య వడ్డెర సంఘం నాయకులు మైసయ్య, మహంకాళి, రామస్వామి, ఉప్పలయ్య, కోటయ్య పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Parkal Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Battula Kotilingam S/o Venkatesham Resident of Kothagattu Singaram, Mandal Shayampet by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ జిల్లా మండలం పరకాల గ్రామపంచాయతీ పరకాల మండల ప్రజాపరిషత్ పరకాల జిల్లా ప్రజాపరిషత్ వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ ఉపజిల్లా పరకాల ఏరియాకు చెందిన మౌజె పరకాల గ్రామశివారులోని సర్వే నెం. 3371 337/అ, 337/ఆ, 338/అ మరియు 338/ఆ మిం. పరకాల వార్డు నెం. 9లో 9–10 ఇంటి దగ్గర విక్రయించిన నివాసప్లాటు మొత్తం విస్తీర్ణం: 135.25 చ.గ. లేక 113.096 చ.మీ.లు గల దానికి హద్దులు: ఉత్తరం: నడిపెల్లి తిరుపతిరావు గారి ప్లాటు, దక్షిణం: 20’–0’’ వెడల్పు రోడ్, తూర్పు: 30’–0’’ వెడల్పు రోడ్, పడమర: వంగర దుర్గాప్రసాద్ గారి ప్లాటు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117